తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 15 జనవరి 2026

పేజీలు : 8

## నేను చేసే అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీకి

# దిమ్మ తిరగాలి!!

○ 10 సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదు ○ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు ○ బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరవిధ్వంసం చేసింది ○ ఒక్క ఇల్లు ఉన్నా సిసి రోడ్డు మంజూరు చేస్తా ○ గత ప్రభుత్వం అన్ని కార్యాలయాలను తరలించింది ○ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగురాలి

○ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,జనవరి 14(జనంసాక్షి) :** నేను సుల్తానాబాద్ లో చేస్తున్న అభివృద్ధి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీకి దిమ్మ తిరిగేలా ఉండాలని, ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగురాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 2,3,4,5 వార్డులలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి ముగ్గులు పోసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. మిగతా6లో

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పెద్దపల్లి,జనవరి 14(జనంసాక్షి) :
పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లెకు చెందిన పొలం లక్ష్మణ్ యాదవ్( 44) సం, అనే వ్యక్తి వ్యవసాయ కూలిగా పని చేస్తూ ఉండేవాడు ,మృతుడు గత మూడు సంవత్సరాలనుండి మద్యానికి బానిసై ప్రతి రోజు మద్యం త్రాగుతుండేవాడు, అతని కుటుంబ సభ్యులు ఎంత చెప్పిన వినకుండా తన ప్రవృతి మార్చుకోకుండా అలానే మద్యం త్రాగుటుండేవాడు. ఈ క్రమంలో 7వ తేదీ న సాయంత్రం మృతుడు తన కూతురికి ఫోన్ చేసి తనకు బ్రతకాలనీ లేదని పెద్దపల్లి దివిడి వద్ద పురుగుల మందు త్రాగినాను అని తెలపగా వెంటనే మృతుని కుటుంబ సభ్యులు మృతుడిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అతరువాత మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అతర్వాత అక్కడినుండి వరంగల్ (ఎంజీఎం) ఆసుపత్రికి తరలించగా మృతుడు అక్కడే చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు మృతుని భార్య పొలం అంజలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మరి ఎప్పుడు చెప్పినట్లు ఎస్సై జె లక్ష్మణరావు తెలిపారు. మృత్తునికి ఒక కూతురు, ఒక కొడుకు నట్లు తెలిపారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

○ ప్రమాదాలు నివారించడమే లక్ష్యం

○ పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి



**పెద్దపల్లి,జనవరి 14(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు.మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్.,అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జి .కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు.వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి,రిబ్కా – సంతోష్,వార్డు సభ్యులు,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కనగర్తిలో కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు

**పెద్దపల్లి,జనవరి 14(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ మ్యాదరవేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్ ను టాస్ వేసి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





## వాహనదారులకు పూలతో అభినందన





**వేములవాడ రూరల్, జనవరి 14 (జనంసాక్షి):** వేములవాడ గ్రామీణ మండలం ఫాజుల్ నగర్ బస్ స్టాప్ వద్ద బుధవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత పాటించిన వాహనదారులకు, సురక్షితంగా గమ్యస్థానాలు చేరుస్తున్న ఆర్టీసీ డ్రైవర్లను ఎస్సై వెంకట్రాజం గులాబీ పువ్వులను అందజేసి, అభినందనలు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బోగిమంటల్లో కాంగ్రెస్ 420 హామీల ప్రతులను కాల్చుతూ బీఆర్ఎస్ వినూత్న నిరసన

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనంసాక్షి :** కాంగ్రెస్ పార్టీ అంటేనే మో సం..అబద్ధాల ప్రచారా లతో అమలు కాని హామీలను ఇచ్చి అధికారం లోకి వచ్చిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బోగిపండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ప్రతులను బోగిమంటల్లో వేశారు.అనంతరం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే ప్రజలను నట్టేటా ముంచారన్నారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతురాజ్యం తీసుకువచ్చేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతంగానికి కన్నీళ్లే మిగిలాయన్నారు.కేసీఆర్ హయాంలో రైతులకు రైతుబంధు, రైతు భీమా, సకాలంలో ఎరువుల పంపిణీ, 24 గంటల ఉచిత కరెంటు అందించి రైతుల కళ్లల్లో అనందం నింపారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్, జనగామ కవితసరోజిని,నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు జక్కుల తిరుపతి, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్, సింహాచలం రత్నాకర్, జిట్టవేన ప్రశాంత్, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ, కొడి రామకృష్ణ, భానుచందర్, ఆవునూరి వెంకటేష్, కనకరాజ్, పవన్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1లో 5వ ప్రయాసు సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ కార్యాల యంలో సిఎంపిఎఫ్ అధ్వర్యంలో 5వ ప్రయాసు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆర్‌జీ-1 పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ,ఉద్యోగుల సిఎంపిఎఫ్‌లో తక్షణ పరిష్కారానికి సంబ ంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ సాధించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ అధికారులు ఐడి సాయిశివరామ్, ఎస్ఓ ఎస్.శివదాసన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రివైజ్డ్ పీపీఓ కాపీలను ఆర్‌జీ.1 పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డికు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, సీనియర్ పివో దేవాచారి, ఆఫీస్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బోగీ మంటలు

**గోదావరిఖని, జనంసాక్షి :** బోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని తిరుమలనగర్‌లో బిజెపి నాయకులు క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో బోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు.బోగి మంటలలో ఆవుపెడతో చేసిన పిడుకలు, బదిరి పండ్లు పోసి అగ్నిదేవునికి నమస్కరించి బోగిమంటల చుట్టూ ఐదు ప్రదక్షణలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ సూర్యభగవానుని దక్షిణ యానం చివరి రోజున హిందువులు అందరు భోగి పండుగ జరుపుకుంటారని, రైతులందరూ పాడిపంటలతో విలసిల్లాలని పరమేశ్వరుడి వాహనమైన బసవేశ్వరుడిని భూమి మీదకు పంపించిన రోజుగా పాటిస్తారని.దక్షిణాయణంలో ఉన్న కష్టాలన్నీ నేటితో తీరిపోయి ఉత్తరాయణంలో సుఖ సంతోషాలతో నూతన ఆకాంక్షలతో చైతన్యవంతమైన స్ఫూర్తితో ప్రజలందరూ కుటుంబ సంక్షేమం కోసం, సమాజ హితం కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోమల్ల మహేష్, పెద్దపెల్లి రవీందర్, కొండపర్తి సంజీవ్, కోడూరి రమేష్, మడికొండ శ్రీనివాస్, దారవేణి రాజేష్, వివిధ పక్షాల నాయకులు కుంబాల గోపాల్, క్యాతం శ్రీనివాస్, జాగిరి రాజయ్య, ఐలయ్య, అంశాల వీరేశం, కొమ్మల స్వామి, గట్టయ్య, భాస్కర్, మేకల సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పత్రికలు సమాజ శ్రేయస్సుకు పనిచేయాలి

### వైశ్యన్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణలో కోలేటి దామోదర్



**గోదావరిఖని, జనంసాక్షి :** పత్రికలు సమాజ శ్రేయస్సుకు పనిచేయాలని మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోర్ అన్నారు .బుధవారం గోదావరిఖనిలోని కోలేటి దామోదర్ గృహంలో వైశ్యన్యూస్ కలెండర్ ఆవిష్కరించారు .అనంతరం ఆయన మాట్లాడారు.వైశ్యన్యూస్ పత్రిక గత 18 సంవత్సరాలుగా వైశ్యుల కోసం పనిచేస్తుందన్నారు.అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.వైశ్యుల కోసం పుట్టిన పత్రిక వైశ్యన్యూస్ అని గుర్తు చేశారు.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడ్డ వైశ్యన్యూస్ పత్రికను వైశ్యులు ఆదరించాలని సూచించారు.18 సంవత్సరాలుగా అనేక మంచి కథనాలు ప్రచురించిందన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వైశ్యన్యూస్ ఎడిటర్ వెనిశెట్టి నటరాజశేఖర్‌ను దామోదర్ అభినందించారు. ఇకముందు కూడా ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత వైశ్యులపై ఉందన్నారు.పత్రిక ఎడిటర్ వెనిశెట్టి నటరాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్, గోదావరిఖని సీనియర్ వైశ్య సంఘం నాయకులు చిదురాల రవీందర్, బళ్ళ చంద్రప్రకాష్‌గుప్తా, యాద వెంకట్‌రమణ చొక్కారపు వెంకటేశ్వర్లు, పెద్దపెల్లి జిల్లా అవోపా ఆధ్యక్షులు పాత అశోక్, ఎన్టీపీసీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాయికంటి ప్రసాద్, రాచర్ల చందు, గౌరీశెట్టి శ్రీనివాస్, చింతకింది విశ్వనాథం, వెంకట ముత్యం కెశెట్టి శ్రీరాములు, తాటిపల్లి వెంకన్న, పుల్లూరు శ్రీనివాస్, కల్వల సత్యం, కోలేటి రమేష్, కోలేటి శ్రీనివాస్, గుండా వీరేశం, అధిక సంఖ్యలో వైశ్య సోదరులు పాల్గొన్నారు.

## ఇల్లందు క్లబ్‌లో సేఫ్టీ కల్చర్ అవగాహన సమీక్ష



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఇల్లందు క్లబ్‌లో గనుల రక్షణకు సంబంధించిన సేఫ్టీ కల్చర్ అవగాహన సమీక్ష కార్యక్రమానికి సౌత్ సెంట్రల్ జోన్ మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టి.ఆర్.కన్నన్, సౌత్ సెంట్రల్ జోన్ (డీఎంఎస్)అశోక్‌కుమార్, హైదరాబాద్ రీజియన్-2 జోన్ డీఎంఎస్ ఎన్.నాగేశ్వరరావు , డీఎంఎస్ (ఈఎల్ఈ) రాజ్‌కుమార్,డీడీఎంఎస్ (మెకానికల్) దిలీప్‌కుమార్, డీవైడీఎంఎస్ (హైదరాబాద్-రీజియన్-2) ప్రేమ్‌కుమార్,డీడీఎంఎస్ అనికేత్‌సింగ్ హాజరయ్యారు.సింగరేణి ఆర్ జీ-1 జీఎం డి.లలిత కుమార్, ఇతర ఏరియాల జీఎంలు వారికి పూలబొకేలు శాలువాతో సన్మానం చేసి స్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్,జీఎం ఆర్‌జీ-2 రాముడు, ఆర్‌జీ-2 జీఎం మధు సూదన్, ఆర్‌జీ-3 నాగేశ్వర్‌రావు, ఏఎల్‌పీ జీఎం శ్రీనివాస్‌రెడ్డి, జీఎం రెస్క్యు సాయిబాబా, జియం సేఫ్టీ కార్పొరేట్ యస్‌ఒటు జియం చంద్రశేఖర్ , ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఆర్‌జీ-1 రక్షణ అధికారి సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వద్దు గ్రౌండ్ ముద్దు

### సిఐ శ్రీనివాస్‌రెడ్డి

**రామగుండం, జనంసాక్షి :** యువత మత్తు పదార్థాలు. గంజాయికి అలవాటు పడవద్దని. గంజాయి వద్దు గ్రౌండ్ ముద్దు అంటూ ముందుకు సాగాలని సిఐ శ్రీనివాస రెడ్డి యువతకు సూచించారు. అంతర్గాం మండలంలోని పెద్దంపేటకు చెందిన కొలిపాక శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ లో సిబీసిఐడీ విభాగంలో సిఐ గా విధులు నిర్వహిస్తున్నాడు.మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో పాల్గొనే. గ్రామ మార్నింగ్ వాకర్స్ టీమ్ బృందానికి జెర్సీ టీ షర్టులను అందజేసి మాట్లాడారు.క్రీడా స్ఫూర్తితో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ యువత క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో. క్రికెట్ టీం సభ్యులు కొలిపాక మధుకర్ రెడ్డి.గంగారపు తిరుపతి గౌడ్.కొలిపాక కోడిపుంజుల ప్రభాకర్. తమ్మనవేణి చందు. బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్.విఙ్ఞష్.తనీష్ రెడ్డి.సందీప్. రాకాష్.టీం సభ్యులు పాల్గొన్నారు



## ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు



**ముస్తాబాద్ జనవరి 14 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ బైతి నవీన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమం లో 14 మంది గ్రామ ఆడపడుచులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా 2016, విలువ కల్గిన చీర ను బహుకరించటం జరిగింది. రెండవ బహుమతిగా101 6విలువకల్గి నచీరనుబహుకరించటం జరిగింది. మూడవ బహుమతిగా 516 ,విలువ కల్గిన చీర ను బహుకరించటం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వటం జరిగింది ఈకార్య్ర కమంలో వార్డ్ సభ్యులు ,చిర్రం మహేష్ కొమ్మెట రాజు ,కొమ్మెట రాజలింగయ్య ,అంతడుపుల దేవయ్య ,కొండం విష్ణు గోక స్వామిలు గ్రామస్తులు బైతి యాదగిరి ,గంగళ్ల యాదగిరి ఈసారి సాగర్, గ్రామంలో మహిళలు సంఖ్యలో ముగ్గుల పోటీ లో పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మొట్ట మొదటిసారి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్,మరియు వార్డు సభ్యుల అనుసంధానంతో, గ్రామ సెక్రటరీ శేఖర్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అల్లీపూర్ ఆడపడుచులు తమ తమ రంగవల్లులతో అందరిని ఆకట్టుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువత, పాల్గొని ఇట్టి కార్యక్రమన్ని తిలకించారు.మొదటి బహుమతిగా, పూదరి శ్రీజ,రైస్ కుక్కర్,రెండవ బహుమతి, అత్తినేని వనిత, ప్రెసర్ కుక్కర్మూడవ బహుమతి, పోతుగంటి రోషిని, హాట్ బాక్స్ నాలుగవ బహుమతి,రాజమణి, ఐదవ బహుమతి, అందె పావని, లతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ ఆడపడు చులందరికి ఒక్కో జ్ఞాపిక, బహుమానంగా ప్రదానం చేయడం జరిగింది.

# క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయి




## మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 14, (జనంసాక్షి) :** క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని, యువత చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి పెట్టాలని మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ముగిసిన స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపులో బుధవారం మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాహుల్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింహులు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ మూడవ సీజన్ ఈ నెల 11వ తేది నుండి 14వ తేది వరకు జరి గాయి. ఇందులో గెలుపొందిన టీం సభ్యులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సీజన్‌లో రాయల్ వారియర్స్ టీం గెలుపొందగా, సూపర్ స్మాషర్స్ టీం రెండవ స్థానంలో నిలువడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పందిర్ల పర్శరాములు, క్లబ్ వ్యవస్థాపకులు మాద ఉదయ్ కుమార్, క్లబ్ అధ్యక్షులు ఎండి ఆసిఫ్, సభ్యులు ముద్రకోల దేవరాజు, ఎండి అఫ్రోజ్, ఎండి అస్లాం, మామిండ్ల సాయిభాను, కొడిమ్యాల సాయి ఎరాం, ఎర్రవెల్లి వంశీచారి, ఎండి ఇమ్రాన్, ఎండి సమీర్, మద్దుల నవీన్, కొత్త అరుణ్, మంగురపు వెంకటేష్, పారిపెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ నిర్వహించిన బిజెపి జిల్లా కార్యదర్శి వెంకటేష్



**రుద్రంగి జనవరి 14 (జనం సాక్షి)**సంక్రాంతి సంబురాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.స్థానిక ఇందిరాచౌక్ లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలో పాల్గొని సంప్రదాయ ముగ్గులు వేసి బహుమతులు గెలుచుకున్నారు.బహుమతుల దాత ఇప్ప మహేష్ నగదు బహుమతి అందజేశారు.మొదటి బహుమతి 5000లు రెండవ బహుమతా 3000లు మూడవ బహుమతి 2000లు పాల్గొన్నా ప్రతి ఒక్కరికి చిన్నపాటి బహుమతులు అందజేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఐ మోతిరామ్ పాల్గొని విజేతలకు బాహుమతులు ప్రదానం మరియు లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ...,సంక్రాంతి అంటేనే సంప్రదాయ ముగ్గులు గుర్తుకు వస్తాయని అందుకే మహిళలను చైతన్య పరుస్తూ చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలను పండుగలను కాపాడాలని మహిళల్లో ఉన్న నైపుణ్యం బయటకు తీసుకురావాలని ఆలోచన తో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇప్ప మహేష్ మాట్లాడుతూ మహిళలను చైతన్య పరచడానికి అలాగే పండుగ వాతావరణం నెలకొల్పాలనే ఉద్దేశంతో నగదు బహుమతి అందించడం జరిగిందని అలాగే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి కుడ నగదు బహుమతి అందజేయడం జరిగిందని అన్నారు.గ్రామంలోని యువతను ప్రోత్సహిస్తు ముందుకు సాగుతానానిఅన్నారు.ఈ కార్యక్రమంలో,వార్డు మెంబర్ ఉప్పులూటీ గణేష్,పడల గణేష్,బోయిని రాజు,మీసాల రవీందర్,పెద్ది శ్రవణ్,శీలం కుంటయ్య,బొబ్బిలి నితీష్, బొబ్బిలి టీంకు, లక్కకుల సాయి పాల్గొన్నారు.

# స్నేహితుడి జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో బుధవారం మల్యాల రాజేష్ ఆధ్వర్యంలో తన దివంగత ప్రాణస్నేహితుడు పుప్పాల తిరుపతి జయంతిని స్మరణీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి, రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బాల్యమిత్రుడి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆయన చూపిన మార్గాన్ని సేవారూపంలో కొనసాగిస్తున్న రాజేష్‌ను వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఉప సర్పంచ్ సోహైల్, మల్యాల తిరుపతి, బొంపెల్లి రాజయ్య, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మచ్చగిరి రాము, దాసరి గట్టయ్య, ఇనగంటి ప్రభాకర్ రావు,ఇక్బాల్, పోతుల కుమార్, నగునూరి నర్సయ్య, మల్లారపు అరుణ్, మల్యాల చిన్న తిరుపతి, మల్యాల మహేష్,మెడగోని విజయ్, ముస్తాక్, కుక్క రవి, కుక్క చంద్ర మౌళి, కుక్క సతీష్, చాట్ల రాయమల్లు, కోలేటి శివ, జం గపెల్లి శ్రీనివాస్, మల్యాల శేఖర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథనిలో వైభవంగా గోదామాత కల్యాణం

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఎక్కహం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి రోజున శ్రీ గోదా మాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి శర్మ గోదాదేవి కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఎంతో పవిత్రమైన ధనుర్మాసంలో భగవంతుని సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శ్రేయస్కారం. అందులో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజున ఎక్కాహం ( స్థానిక అన్ని వాడలకు చెందిన భజనపరులు ) భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనాదిగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నిర్వహన అచ్చులాపురం శ్రీనివాస్, తల్లం శ్రీనివాస్ శర్మ, నల్లగొండ శ్రీనివాస్, ఆలయ అర్చకులు వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజైన రోజున గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# యువత క్రీడల్లో ముందుండాలి

## సిఐ శ్రీనివాస్



**ఎల్లారెడ్డిపేట, జనవరి 14, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో వాలీబాల్ క్రీడలను గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బుధ,వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాహుల్‌రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాలని రాష్ట్రస్థాయి, దేశస్థాయి పోటీల్లో పాల్గొనాలని తమ వంతు సహకారం కూడా అందిస్తామని తెలిపారు. క్రీడలు మానసికంగా మనిషిని దృఢంగా తయారుచేస్తాయని అన్నారు. సర్పంచ్ చిర్రం నాగరాజు మాట్లాడుతూ గ్రామ యువకులకు క్రీడలలో నిత్యం తనవంతు సాయం ఉంటుందని సర్పంచ్ నాగరాజు తెలిపారు. అనంతరం గెలిచిన క్రీడకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్, వార్డు సభ్యులు ఉప్పుల ఎల్లారెడ్డి, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# ఆర్మూర్ డివిజన్ టెంట్ హౌస్ అసోసియేషన్ ఎన్నిక



**ఆర్మూర్, జనవరి 14 (జనంసాక్షి):** ఆర్మూర్ డివిజన్ టెంట్ హౌస్ అసోసియేషన్ ను బుధవారం సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆర్మూర్ డివిజన్ టెంట్ హౌస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రామ్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా బాలాజీ గౌడ్, ట్రెజరర్ గా చిట్ల శ్రీనివాస్, సలహాదారుడిగా బొడ్డు గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని టెంట్ హౌస్ ల నిర్వహణ,రేట్ల పెంపు, ప్రతి ఒక్కరి సాధక బాధకాలను చర్చించామన్నారు.సమిష్టి నిర్ణయంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ టెంట్ అసోసియేషన్ సభ్యులు నరేష్ గౌడ్,వాసు గౌడ్,శ్రీనివాస్ ,నవీన్,శ్రీకాంత్,నవీన్‌గౌడ్,రాజు,దినేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీటు సాధించిన వారికి సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం



**ఆర్మూర్,జనవరి 14(జనంసాక్షి):**దేవి యూత్ సోసైటీ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన బండారి రితిక,త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన గైని రాజేశ్వరికి శాలువా, పూలమాలతో సత్కరించి మెమొంటోలను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించి మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.సీటు సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుండెం స్వామి,గౌరవ అధ్యక్షులు బండారి ప్రసాద్,గౌరవ సలహాదారు పసుపుల రఘునాథ్,సొసైటీ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్,సొసైటీ కోశాధికారి రాజ లక్షణ్,రాస దయాకర్,ప్రవీణ్,రవికుమార్,ఆదిత్య,క్రాంతి,డి.ఆర్.దొంద రాము,బిట్టు,శివ మొబైల్స్,ఫార్మర్ నరేష్,తొగర్ల ప్రవీణ్, రాము స్టూడియో,రాజేష్,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిషేధిత చైనా మాంజా స్వాధీనం

**ఆర్మూర్, జనవరి 14 (జనంసాక్షి):**పట్టణంలో నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న షాపు యజమాని నారాయణ,రవి లను అదుపులోకి తీసుకున్నట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.వీరి వద్ద నుండి సుమారు రూ.18,050 విలువగల చైనా మాంజాను స్వాధీనపరుచుకున్నారు.ఆర్మూర్ షాపు యజమాని,నిజామాబాద్ హోల్ సెల్ మాంజా వ్యాపారి జహీర్ ఖాన్ అనే వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# గ్రామీణ యువత క్రీడాల్లోనూ రాణించాలి

## యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని అల్ట్రాటెక్ సిమెంట్ పర్మనెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. మంథని నియోజక వర్గం పరిధిలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం స్వర్గీయ ఇటుకల పోషమ్మ గట్టయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అల్ట్రాటెక్ సిమెంట్ పర్మనెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్, బసంత నగర్ గ్రామ సర్పంచ్ పార్శవేణి శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాణాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దుర్శేటి నాగమణి మారిన్ ,వార్డు సభ్యులు కోడూరి పద్మ మల్లేష్, ఎరుకల సాగర్ , తుమ్మేటి ప్రశాంత్ రెడ్డి ,పెండ్లి ప్రవీణ్ ,దండుగుల రమేష్ ,నంది మౌనిక సురేష్ ,పర్లపల్లి సుధాకర్, కోల శ్రీనివాస్ ,నల్లాల స్రవంతి సతీష్ ,మాజీ ఉపసర్పంచ్ బాలగోని కుమార్ ,గ్రామ పెద్దలు పెండ్లి లచ్చన్న జజిమిగ్గల తిరుపతి బసంత నగర్ గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ,తిరుపతి రెడ్డి, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ముస్తాబాద్ జనవరి 14( జనం సాక్షి)**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల ఎస్ఐ గణేష్,పీపుల్స్ హాస్పిటల్ డాక్టర్ లు చింతోజు శంకర్, చింతోజు రాజారాం,చింతోజు అర్చన, గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయటం జరిగినది ,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంట పండిన ఆనందాన్ని పంచుకునే గొప్ప పండుగే సంక్రాంతి.ఈ పవిత్రమైన సందర్భంగా మా గ్రామంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు మన తెలుగు సంస్కృతికి అందమైన ప్రతీకలు.ఇంటి గడపపై వేసే ప్రతి ముగ్గులో సంప్రదాయం,కళ,భక్తి ప్రతిఫలిస్తాయి.ఈ కళను తరతరాలకు అందిస్తున్న ప్రధాన పాత్ర మహిళలదే.అమ్మల చేతుల్లో పుట్టే ముగ్గులు మన సంస్కృతికి ప్రాణం.ఈ పోటీల ద్వారా గ్రామ మహిళల ప్రతిభ వెలుగులోకి వస్తోంది.వారి సృజనాత్మకతకు ఇది ఒక గొప్ప వేదిక. కాలం ఎంత మారినా మహిళల చేతుల్లోని సంప్రదాయం మారదు.ఇలాంటి కార్యక్రమాలు మన గ్రామ ఐక్యతను మరింత బలపరుస్తాయి. ఈ సంక్రాంతి ప్రతి మహిళ కుటుంబంలో ఆనందం, గౌరవం, సంతోషాలు నింపాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, రాంగోపాల్, దేటి సత్తయ్య, గ్రామ యువత గంగాల రాజేష్, పర్సా అఖిల్, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు



**చొప్పదండి, జనవరి 14 (జనం సాక్షి):**పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ బుధవారం మకర విలుక్కు పురస్కరించుకొని ఆలయం లో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు, పాలోజు చరణాచార్యులు మంత్రి కి స్వాగతం పలికారు. పూజల అనంతరం మంత్రి హోదాలో తొలిసారి ఆలయానికి వచ్చిన లక్ష్మణ్ కుమార్ కు ఆలయ చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మకర జ్యోతి దర్శనమును పురస్కరించుకొని ఆలయంలో సాయంత్రం టీవీ ఏర్పాటు చేసి మకర జ్యోతి దర్శనాన్ని భక్తులు తిలకించారు అనంతరం ఘనంగా పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ సభ్యుడు నలుమాచు రామకృష్ణ ఉపాధ్యక్షులు మరిమడ్ల రాజు, ఎలిగేటి జనార్ధన్, రొడ్డవేని రాజు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమాల్లో యువత ముందుండాలి

### క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

### సిద్ధిపేట జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు ఐలేని మల్లికార్జున రెడ్డి

**చిగురుమామిడిజనవరి14(జనంసాక్షి):**క్రీడాకారులనుప్రోత్సహించడం అభినందనీయమని,సామాజిక సేవ కార్యక్రమంలో యువత ముందుండాలని సిద్దిపేట జిల్లా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న సంక్రాంతి సెలబ్రేషన్స్ క్రికెట్ టోర్నమెంట్ 2026 రెండవ రోజు కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను సందర్శించిన సిద్ధిపేట జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని,మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా మంచి మార్గాల్లో సాగాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాలు,పట్టణాలలో నివసిస్తున్న యువతి--యువకులు సామాజిక, క్రీడా కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో క్రమశిక్షణ,బాధ్యత,సామాజిక చైతన్యం పెరుగుతాయని పేర్కొన్నారు.ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ,సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అతిథులందరూ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల అర్సీ బంటు వెంకటేష్,కాజీపేట ఎక్సైజ్ (ఆబ్కారీ శాఖ) ఎస్ఐ కొత్త తిరుపతి,మున్నూరు కాపు సంఘం నాయకులు,కొండాపూర్ బీఆర్ఎస్ నాయకులు పెద్దపల్లి అరుణ్ కుమార్,గడ్డం అశోక్ (పోలీస్ విభాగం),ఉల్లంపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేని శివకుమార్,వాసాల మోహన్ (పోలీస్ విభాగం),నాంపల్లి ప్రసాద్ (పోలీస్ విభాగం),కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపక దారుల సంఘం డైరెక్టర్ కత్తుల అరుణ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# కమనీయం రమణీయం శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**చిగురుమామిడి జనవరి14( జనంసాక్షి)** అపార తిరుమల తిరుపతి గా పేరుపొందిన సుందరగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు అంగరంగ వైభోగంగా జరిపించారు.అశేష భక్తుల సమక్షంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలను శేషం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు వైభవంగా జరిపించారు. ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులను కొలువు తీర్చగా కళ్యాణ వేడుకల్లో ప్రాధాన ఘట్టమైన జిలకర బెల్లం,వేడుకనుంచి తలంబ్రాల వరకు,భక్తుల జనుల సమక్షంలో మంగళ వాయిద్యాల మధ్య వేదమంత్రోచనాలతో కనుల పండుగగా జరిపించారు.శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణానికి హాజరైన భక్తులు తమ తమ గృహాలల్లో కళ్యాణ వేడుకలు జరిగినట్లు ఆను భూతి చెందారు.వేద పండితులు వివాహ వేడుకల ప్రాముఖ్యతను భక్తులకు వివరిస్తూ కళ్యాణం జరిపించిన తీరును అక్కడికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు కళ్యాణం అనంతరం, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలానికి చెందిన పొట్లపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నాంపల్లిశంకరయ్య, అన్నప్రసాదం వితర చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం సత్యనారాయణ చార్యులు,శేషం శ్రీహర్ష కుమారా చార్యులు, మురళీకృష్ణ,కామేష్ శర్మ, రోహిత్ కుమార్ శర్మ,ఆలయ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణారెడ్డి, ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ ధర్మకర్తలు శేషం నరసింహచార్యులు,బూర వీరేశం,పూల లచ్చిరెడ్డి, జీల సంపత్, గందె రాజయ్య, ఉప సర్పంచ్ మెడబోయిన, రాజు మమత,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్,శ్రీమూర్తి రాజు, మాజీ ఆలయ చైర్మన్ తాళ్లపెల్లి రాజయ్యా గౌడ్,ఆలయ జూనియర్ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత, చిగురుమామిడి మండల ఉదయలక్ష్మి సమైక్య అధ్యక్షులు,గందే రజిత,పెసరి శ్రీనివాస్, చిట్టంపల్లి నారాయణ, గోగూరి రాజిరెడ్డి గుండా శ్రీకాంత్ హైదరాబాద్, దాసరి శ్రీనివాస్ పద్మ, మోలుగురి శ్రీనివాస్,కక్కెర్ల తిరుపతి గౌడ్,డీజే రాజు,గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది తదితరులున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో

## చిన్నారులకు ఉచితంగా గాలిపటాల పంపిణీ



**బోధన్, జనవరి 14 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పిల్లలకు ఉచితంగా గాలిపటాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పండగను ఆనందోత్సవాలతో జరుపుకోవలని ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సంతోషంగా, తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బోరోల్ల జ్యోతి(శంకర్), మాజీ ఉప సర్పంచ్ న్యాలం శ్రీనివాస్, వార్డు మెంబర్లు రామ్, మహేష్ అశోక్, జనని యూత్ సభ్యులు భాస్కర్ రెడ్డి, బాలు, మహేష్, పవన్, చందు, రామ్, శివ, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను చేసే అభివృద్ధి బి ఆర్ఎస్ పార్టీకి దిమ్మతిరగాలి





ఈ సందర్భంగా స్థానిక జెండా చౌరస్తా కేరళ మోడల్ పాఠశాల వద్ద మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఐదుసార్లు ఓట్లు వేసిన బి ఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. పాత తాలూకా కేంద్రమైన సుల్తానాబాద్ లో పురాతన ప్రభుత్వ కార్యాలయాలు ఉంటే అన్నింటిని వివిధ ప్రాంతాలకు తరలించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే సుల్తానాబాద్ లో ఆధార్ సెంటర్ పోస్టాఫీసు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాలను తీసుకువచ్చానని, ఐసిడిఎస్ కార్యాలయం ధర్మారంకు తరలిందని దాన్ని కూడా తీసుకురావడానికి తీవ్రత కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేను చేసే అభివృద్ధికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, తాను బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను పోరారు. సుల్తానాబాద్ సుందరీకరణలో భాగంగా ఇప్పటికే 20 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తిరిగి 15 కోట్లతో టెండర్లు పిలిచే అభివృద్ధి ప్రక్రియ ప్రారంభం అవుతుందని, స్పష్టం చేశారు. ఒక్క ఇల్లు ఉన్న కూడా సిసి రోడ్డు మంజూరు చేసే రోజులు రానున్నాయని తెలిపారు. సుల్తానాబాద్ లో కనివిని ఎరుగని రీతిలో ప్రజలు అడగకున్న ప్రతి సమస్య తన సమస్యగా భావించి అభివృద్ధి చేస్తున్నానని, గత ప్రభుత్వం సుల్తానాబాద్పై సవతి తల్లి చూపించి ఏమీ అభివృద్ధి చేయకుండా ప్రజలు ప్రశ్నించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అభివృద్ధి విషయంలో చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చకపోతే నన్ను నిలదీయాలని, అభివృద్ధి చేయకపోతే వేణుగోపాలస్వామి దేవాలయం ముందు ముక్కు భూమికి రాస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రతిజ్ఞ చేశారు. రానున్న రోజులలో సుల్తానాబాద్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండిగా అభివృద్ధి చేసేందుకు 8 కోట్ల 50 లక్షలు కేటాయించి పనులు ప్రారంభిస్తానని, స్థానిక విశ్రాంతి భవనాన్ని ఐదు కోట్లతో ఆధునికరిస్తానని, అంబేద్కర్ విగ్రహం నుండి గెట్టపల్లి రోడ్డు వరకు డబుల్ బీటీరోడ్డుతో పాటు రెండు ఐర్లాండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని సుల్తానాబాద్ లో కట్టుకునే ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ లేని విధంగా సుల్తానాబాద్ లో టీబీ ఆసుపత్రి ఉంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని తరలించిందని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా మున్సిపల్ కార్యాలయాన్ని ఇక్కడ లేని విధంగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి, హైదరాబాద్ తరహాలో సుల్తానాబాద్ లో రోడ్డు నిర్మాణాలు నాణ్యతతో నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రేషన్ కార్డు లేని ఇల్లు లేదని, అందరికీ సన్న బియ్యం ఇస్తూ దేశంలో ఎక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్లకు ఇతర రాష్ట్రాలలో లక్ష నుండి లక్ష యాభై వేలు ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టుతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసి దివాలా తీస్తే, నేటి ప్రజా ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలసొంతింటి కల నెరవేరుతుందని ప్రజలకు సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుండి నిర్మాణం అవుతున్న డబుల్ రోడ్డు నిర్మాణాన్ని వెడల్పు పెంచాలని కాంట్రాక్టర్కు సంబంధిత అధికారులకు సూచించారు. నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడవద్దని కోరారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి అక్కడున్నటువంటి పేదలు నడిచేందుకు రహదారికి స్థలం విడిచిపెట్టాలని సంబంధిత ఎస్ ఆర్ ఎస్ పి డి ఈ ఈ ఈ లతో ఫోన్లో మాట్లాడి ఆ దేశాలు జారీ చేశారు. నూతనంగా మంజూరైన ఇందిరమ్మ లబ్ధిదారులకు పత్రాలు మంజూరు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 15 మంది కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజలకు కావలసిన ప్రతి పనిని ప్రజా ప్రభుత్వం చేసి చూపిస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ముగ్గుల కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయరమణారావుకు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, హౌసింగ్ ఏఈ నవ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ సమత, సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, ఉట్ల వరప్రసాద్,రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య, చింతల సునీత రాజు, దున్నపోతుల మధు, నిషాద్ రఫీక్, ఉట్ల వర ప్రదీప్, సీనియర్ కాంగ్రెస్ నేత తొర్రీ కొండ ప్రభాకర్, అమీరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, దుగ్యాల సంతోష్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్,ఉస్టెంగణేష్, గరిగే శ్రీనివాస్, న్యాతరి శ్యాంసుందర్, న్యాతరి దేవేందర్, కోట శ్రీనివాస్, కామ సంజీవ్, మెన్గాని శ్రీనివాస్, పల్ల సురేష్, నల్లవెల్లి రాజమౌళి, మార్కెట్ డైరెక్టర్ అప్పాల తిరుమల, ఆరేపల్లి కిరణ్, గజ బీమ్ కార్ శ్రీనివాస్, అల్లంకి శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ రాజకుమార్ తోపాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్సై చంద్రకుమార్ బందోబస్తు,ఏర్పాటు చేశారు.



## గ్రామీణ కలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు

### బిమంచరామి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు



సుల్తానాబాద్,జనవరి 14(జనంసాక్షి) : గ్రామీణ కళలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు దోహద పడతాయని మంచరామి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల సహాయక కార్యదర్శి ఉప్పు లక్ష్మి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం సర్పంచ్ ఉప్పు లక్ష్మిబితిరుపతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. హరిదాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్జిలుగా లక్ష్మణ్, శారదలు వ్యవహరించారు. అనంతరం విజేతలకు సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. మొదటి, రెండవ, మూడో బహుమతితో పాటు ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక మహిళకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగుర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన దర్మం - మన జీవన మార్గం కావాలి

**- సామాజిక కార్యకర్త పబ్బతి నితారెడ్డి. ముగ్గులలో ఆదర్శంగా నిలుస్తున్న నీతా రెడ్డి - ప్రతి సంక్రాంతికి ఏదో ఒక ప్రత్యేకత**



**సుల్తానాబాద్,జనవరి 14(జనంసాక్షి) :** సనాతన మార్గం మన జీవన మార్గం కావాలని, సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన, సామాజిక కార్యకర్తపబ్బతి నీతారెడ్డి స్పష్టం చేశారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తాను వేసిన ఈ ముగ్గులో నేను సనాతన ధర్మం యొక్క సంపూర్ణ భావాన్ని చూపించాలనుకున్నాను.మధ్యలో ఉన్న ధ్యానం చేస్తున్న వ్యక్తి మన అంతర్ముఖ ప్రయాణాన్ని, ఆత్మశాంతిని సూచిస్తాడు.ఓం సృష్టికి మూలమైన ప్రణవ నాదం.ఇది మన మనస్సును ఏకాగ్రం చేసి పరమాత్మతో అనుసంధానం చేస్తుంది.స్వస్తిక్ శుభం, మంగళం, సమతుల్యతకు ప్రతీక.మన జీవితం ధర్మ మార్గంలో సాగాలని ఇది సూచిస్తుంది.గుడి (దేవాలయం)దేవుడు కేవలం ఆలయంలోనే కాదు,మన హృదయంలో కూడా ఉన్నాడన్న భావాన్ని తెలియజేస్తుంది.తామర పువ్వు మురికిలో పుట్టినా కలుషితం కాకుండా వికసిస్తుంది.మనం కూడా ప్రపంచంలో ఉండి,ఆసక్తులు, ఆవేశాల నుంచి దూరంగా పవిత్రంగా, ధర్మబద్ధంగా జీవించాలన్న సందేశాన్ని ఇస్తుంది.ఈ ముగ్గు ద్వారా ధ్యానం, భక్తి, పవిత్రత, ధర్మం అన్నీ కలిస్తే శాంతియుతమైన జీవితం సాధ్యమవుతుందని తద్వారా చూపించానని పబ్బతి నీతా రెడ్డి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ తల్లి మృతి.కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష




**సుల్తానాబాద్,జనవరి 14(జనంసాక్షి) :** మండలం లోని గర్రెపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ తల్లి గర్రెపల్లి మాజీ సర్పంచ్ కన్న ఈశ్వరమ్మ అనారోగ్యంతో, చనిపోగా వారి కుటుంబాన్ని బిసి జేఏసీ చైర్మన్ దాసరి ఉష పరామర్శించి, ఈశ్వరమ్మా పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి వెంట బీసీ జేఏసీ పెద్దపెల్లి జిల్లావైస్ చైర్మన్ కొండి సతీష్, వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, రాహుల్, మణికంత, నాగరాజు , కుమార్, ఉన్నారు.

### చిగురుమామిడి గ్రామ పంచాయితి పాలకవర్గం ఆధ్వర్యంలో

# వాలీబాల్ & క్రికెట్ టోర్నమెంట్

### ప్రారంభించిన సర్పంచ్ ఆకవరం భవానిశివప్రసాద్..

### ముఖ్యఅతిథిగా ఎస్.ఐ. పృథ్విధర్ గౌడ్..



**చిగురుమామిడి జనవరి14(జనంసాక్షి):** చిరుమామిడి గ్రామనీ పాలకవర్గం ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ను సర్పంచ్ ఆకవరం భవాని ప్రారంభించారు. వారు మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా రంగంలో మరియు విద్య రంగంలో రాణించాలని కోరారు. ఎస్సై పృథ్వీధర్ గౌడ్ మాట్లాడుతూ యువతకు క్రీడాలు ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రిటైర్డ్ పిటి తిరుపతి రెడ్డి గార, ఉపసర్పంచ్ విజయలక్ష్మిరాజు జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు. విరితో పాటు ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. క్రీడలు నిర్వహించడం పట్ల యువత గ్రామపంచాయతీ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు.



## యువత సన్మార్గంలో నడవాలి

**చందుర్తి (జనంసాక్షి):** యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సన్మార్గంలో నడవాలని స్థానిక ఎస్సై జె. రమేష్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్, ముగ్గుల పోటీలను గ్రామ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎస్సై రమేష్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువకులు మంచి లక్ష్యాలను పెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కాపిల్ల శంకర్, ఉప సర్పంచ్ ఎడ్ల హరీష్, వీడీసీ చైర్మన్ నల్లపు దివాకర్, ఉపాధ్యకులు వెల్డి మహేష్, అవునూరి నరేష్, వార్డ్ సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## పూలసాలలో ఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**పెద్దపల్లి, జనవరి 14 (జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాద స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్ దంపతులు, ఉప సర్పంచ్ కేశవేణి అశోక్ యాదవ్ దంపతులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం జరిపించి తీర్థ ప్రసాదాలు భక్తులకు సమర్పించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



## ముస్లిం షాధిఖానాకు రూ.80 లక్షలు మంజూరు

### ప్రభుత్వ విప్‌ను ఘనంగా సన్మానించిన ముస్లిం కాంగ్రెస్ నాయకులు

**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడ ముస్లిం సోదరుల చిరుకాల స్వప్నం షాదీఖానాకు రూ. 80 లక్షలు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను బుధవారం సన్మానించారు. ముస్లిం కాంగ్రెస్ నాయకుడు మైనార్టీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ రజాక్, వేములవాడ ముస్లిం పట్టణ అధ్యక్షుడు ఎండి అక్రమ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళు న్నారని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా కుల సంఘాలకు నిధులు మంజూరు చేశారని అన్నారు. అనంతరం ముస్లిం కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎస్ కే సాబీర్, మున్సిపల్ మాజీ కోప్షన్ బాబన్, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ యం డి పీర్ మహమ్మద్, ఎస్,డి సాబిర్, ఎండీ ఓలి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### కబడ్డి ఆట లో నిమ్మనపల్లి

# జట్టు ఘనవిజయం

### బహుమతులు అందజేసిన సర్పంచులు



**పెద్దపల్లి, జనవరి 14(జనంసాక్షి) :** పెద్దపల్లి మండల పరిధిలో జరుగుతున్న కబడ్డి ఫైనల్ పోరులో నిమ్మనపల్లి జట్టు ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవారం బోంపల్లి జట్టుతో తలపడ్డ నిమ్మనపల్లి టీం అద్బుతమైన ఆటతీరుతో ప్రత్యర్థి జట్టును మట్టికరిపించింది. విజేతగా నిలిచిన నిమ్మనపల్లి జట్టుకు గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్, నిట్టూరు సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ బహుమతులు అందించారు. విజేత జట్టుకు రూ. 5వేలు, రన్నరపుకు రూ. 2వేల5వందలు అందించారు. వీటితో పాటు నిమ్మనపల్లి జట్టుకు రూ. వెయ్యి నూటపదహారును ఇరువురు సర్పంచులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి సర్పంచ్ దాడి మౌనిక సంతోష్ యాదవ్ ,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆద్యాంతం ఆసక్తిగా ఫైన మ్యాచ్ కొనసాగింది. మ్యాచ్ తిలకించడానికి పెద్ద ఎత్తున క్రీడాభిమానులు తరలివచ్చారు.

## ఘనంగా గోదా రంగస్వామి తిరు కళ్యాణం



**నుల్తానాబాద్, జనవరి 14 (జనంసాక్షి) :** మండలంలోని ఐతరాజ్ పల్లి గ్రామంలోని బుధవారం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా శ్రీ గోదా రంగస్వామి వారి తిరు కళ్యాణోత్సవం గోదా దేవి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా,నా భూతో భవిష్యత్ అనే విధముగా జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్సవం లో ప్రతి సంవత్సరం బండ సుజాత ఏసిపి జగన్మోహన్ రెడ్డి నిర్వహించుచున్నారు అనంతరం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. దాదాపుగా 1000 మంది భక్తులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలయ కమిటీ చైర్మన్ దీకొండ భుమేష్ కుమార్, వైస్ చైర్మన్ ఎర్రం సంతోష్ రెడ్డి,ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ గుజ్జేటి వెంకన్న, కోశాధికారి దాసరి రాజి రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొమురవెల్లి రమణాచారి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం రాజి రెడ్డి,ముఖ్య సలహా దారులు దాసరి సత్యనారాయణ రెడ్డి,ఎర్రం రాజి రెడ్డి,దాసరీ వేమా రెడ్డి, ఎర్రం రమణా రెడ్డి కార్యవర్గ సభ్యులు, వీర్ల శ్రీనివాస్, దాసరి రాంరెడ్డి, నల్ల చంద్రా రెడ్డి,మియాపురం రమేష్, రామ్మోహన్, వీర్ల మల్లయ్య, ఎర్రం సుధాకర్ రెడ్డి, మడ్డి శ్రీను, రత్నాకర్, దాసరి నారాయణ రెడ్డి, పబ్బతి రాజిరెడ్డి , దాసరి వేణు ఎర్రం వేణు, చెంచు తిరుపతి వార్డ్ మెంబెర్స్ గుడాల మారుతి, న్యాతరి అరవింద్, దాసరి రమ్య, అర్చకులు నాగేంద్ర చార్యులు,ప్రదీప్,వెంకట క్రిష్ణ ఎస్ పి ఎఫ్ సిఐ శ్రీధర్ రెడ్డి, ఏ ఆర్ సి ఐ,చీటి మహేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## తుర్కల మద్దికుంట లో ఈనెల 28 నుండి 31 వరకుజరిగే సమ్మక్క- సారలమ్మ జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు



**పెద్దపల్లి,జనవరి 14(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట పెద్దగుట్ట వద్ద ఈనెల 28 నుండి 31 వరకు జరిగే శ్రీ సమ్మక్క- సార్లమ్మ జాతర పోస్టర్ ను బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు ఆవిష్కరించారు. అనంతరం జాతర అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గోగు రాజయ్య యాదవ్,ఉపసర్పంచ్ జాతర చైర్మన్ ముత్యాల తిరుపతి ఉపాధ్యక్షులు ఇదునూరి మల్లేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ వార్డ్ సభ్యులు ముత్యాల అశోక్ , సల్లు, బండారి స్వామి, దాడి స్వామి రాజ్, ముత్యాల పవన్, బండారి శివ,బండారి మహేందర్ పాల్గొన్నారు.

## నోటీసులు ఇవ్వకుండా ఎన్టీవీ రిపోర్టర్లను అరెస్ట్ చేయడం సరైంది కాదు

**- ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు**

**పెద్దపల్లి,జనవరి 14(జనంసాక్షి) :** ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సిట్ పోలీసులు ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, రమేష్ లను అరెస్టు చేయడాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లవర్జల వంశీ, కార్యదర్శి నారాయణదాసు అశోక్ లు తీవ్రంగా ఖండించారు. తప్పుడు వార్తలు రాసినా, ప్రసారం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని, కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సిట్ పోలీసులు అరెస్ట్ చేయడం తగదన్నారు. జర్నలిస్టులు దేశ ద్రోహులు కాదని, పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా భోగి సంబరాలు

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని స్థానిక బస్టాండ్ వద్ద బుధవారం తెల్లవారుజామున సంక్రాంతి సంబరాలు ఛత్రపతి శివాజీ యువసేన ఘనంగా జరిపారు. యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగీ మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ కాగడతో భోగీ మంటలను ప్రారంభించారు. పాత వస్తువులతో పాటు మనసులోని ఈర్ష్య, అసూయ, ద్వేషాలను మంటల్లో వేసి, పంటల పండుగ సంక్రాంతికి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. యువసేన వ్యవస్థాపకుడు జంగపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుంజపడుగు నరేష్, యువసేన సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## మాచన పెల్లి గ్రామ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు..

### గ్రామ సర్పంచ్ పర్లపల్లి విజయకుమార్..

**జమ్మికుంట, జనవరి 14 (జనంసాక్షి):**



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామ సర్పంచ్ పర్లపల్లి విజయ్ కుమార్ గ్రామ ప్రజలకు ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని సర్పంచ్ పర్లపల్లి విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో,పాడి పంటలు కలిగి ఉండాలని అన్నారు.అలాగే రాబోయే 5 సంవత్సరాల కాల పరిమితిలో వార్డు సభ్యుల సహకారంతో గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడతానని,గ్రామంలోని ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని,ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## చైనీస్ మంజాను వాడొద్దు..

**ఆర్మూర్, జనవరి 14 (జనంసాక్షి):**



భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక పట్టణ ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని బిసి సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ ఆకాంక్షించారు. సంక్రాంతి వేడుకగా గాలి పటాలు ఎగురవేసే సమయం లో విద్యుత్ తీగల కు దూరంగా ఉండాలని, ప్రజల, జంతువుల ప్రాణాలను హరించే చైనీస్ మాంజాను వాడద్దని చెప్పారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు హర్షిత్ ఎంపిక

**కథలాపూర్,జనవరి 14 (జనంసాక్షి)**



బొమ్మెన పాలక మండలి బొమ్మెన గ్రామానికి చెందిన టువంటి చిగుర్ల శ్రీనివాస్ స్వప్న కొడుకు హర్షిత్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి ఎంపికైన సందర్భంగా మన పాలక మండలి తరఫున అబ్బాయికి చిరు సన్మానం చేయడం జరిగింది.గ్రామ సర్పంచి ఎస్ ఐ కీ ఘన సన్మానం చేయడం జరిగింది. విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడ ఉండాలని. సదా మీ సేవలో చిందం సుధాకర్. సర్పంచ్. పిడుగు తిరుపతి రెడ్డి. ఉప సర్పంచ్. మరియు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ముగిసిన ధనుర్మాస వేడుకలు

### అర్చకులకు ఘన సన్మానం

**సుల్తానాబాద్,జనవరి 14 (జనంసాక్షి) :**



పట్టణంలోని శ్రీ!! వేణుగోపాలస్వామి ఆలయంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు బుధవారం ముగిసాయి. డిసెంబర్ 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. 30 రోజులపాటు తెల్లవారుజామున ప్రతిరోజు 5 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమై ఎనిమిది గంటల వరకు కొనసాగాయి ప్రతిరోజు తిరుప్పావై సంబంధించిన 30 పాశురాలను భక్తులు సామూహికంగా అనుసంధానం గావించారు అర్చకులు సావిత్రి శ్రావణ్, హరిణి దంపతులు ప్రతిరోజు ఈ పాసురాలను భక్తులతో అనుసంధానం చేయించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ సునీత దంపతులతో పాటు వెంకటేశ్వర శరణాగతి దీక్షల ప్రతినిధులు వాసాల రవీందర్, దొడ్ల సందీప్, రాంప్రసాద్, స్వరూప,మారాల వనజ, మాటేటి అనిత, గౌరీ,సింధు,పాపని రమ, సుజాత, రమ్య,సంజన, వనిత, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బెల్లాల్ గ్రామంలో ముగ్గుల, వాలీబాల్ పోటీలు

**బోధన్, జనవరి 14 ( జనంసాక్షి ) :**



బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ రామావత్ రాజు, ఉపసర్పంచ్ జల్ల అన్నపూర్ణ గౌడ్, వార్డ్ నెంబర్ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలతో పాటు వాలీబాల్ పోటీలో నిర్వహించారు. అలాగే మహిళలు, యువతులకు మ్యూజికల్ చైర్ ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ రమావత్ రాజు, ఉప సర్పంచ్ జల్ల అన్నపూర్ణ గౌడ్, సెక్రెటరీ గంగాధర్, వార్డ్ మెంబర్ సంక బాయ్, సతీష్, రూప్ సింగ్, మల్లేష్,సంగీత, కవిత, గ్రామ పెద్దలు బుర్రి లక్ష్మణ్, శ్రీనివాస్, సమ్మయ్య, నాగులు, జాకీర్, లలిత, చందర్ లక్ష్మణ్ రాజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజా గౌడ్ భీమ్ సింగ స్వామి సంతోష్ రఫీక్ సద్దాం శ్రీనివాస్ లింగం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎడ్లబండ్ల ప్రదక్షణ ఊరేగింపు

**హుజురాబాద్, జనవరి 14 ( జనంసాక్షి ) :**

భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని రంగనాయకులగుట్ట పాటిమీద హనుమాన్ దేవాలయం వద్ద రైతులు ఎడ్లబండ్లకు పూజలు చేయించి దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేయించారు. పంటలు బాగా పండాలని, పశువులు ఆరోగ్యంగా ఉండాలని రైతులు తమ ఎడ్లబండ్లకు ప్రత్యేక పూజలు చేయించి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. ఈ కార్యక్రమంలో పూజారులు తిరుమలయ్యగారు, ప్రదీప్ అయ్యగారు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అపరాజ ముత్యంరాజు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా కళ్యాణం:



**జనం సాక్షి రాయికల్ :**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రోజున శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలె మనీషా -రాజేష్ బాబు,మాజీ సర్పంచ్ బాలె శోభ రాణి, మాజీ ఎంపీటీసీ బాలె చంద్ర శేఖర్,మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, పురోహితులు శ్రీమాన్ నంబి వాసు దేవ్, సురేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఎడపల్లి శివాలయ 23 వ వార్షికోత్సవ వేడుకలు

### మల్లినాథ్ బాబా దర్శనం కోసం పోటెత్తిన ప్రజలు

### సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఎడపల్లి, జనవరి 14 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం కేంద్రంలోని శ్రీ ఆదేశ్ శివలింగ మల్లినాథ్ ఆలయం 23 వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి ఏడాది నిర్వహించే ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఈసారి సైతం శివాలయ నిర్వాహకులు న్యావనంది రాజు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రతి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శివాలయంకు విచ్చేసిన మల్లినాథ్ మహారాజ్ కు ఎడపల్లి గ్రామస్తులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆయన దర్శనం, ఆశీర్వాదం కోసం ఎంతో మంది భక్తులు బారులు తీరి ఎంతో ఓపికగా బాబా దర్శనం చేసుకున్నారు. ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ ఆధ్వర్యంలో మెగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యావనంది రాజు, కొప్పర్గ రాములు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామ చందర్ ఉపసర్పంచ్ మచ్చూరు గంగాధర్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు మల్లెపూల శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

